


"కాదన్న మైనరు, కాలం మారింది మైనరు"....పాట పాడుకుంటూ. ఇల్లూడుస్తున్న నేను. నిజంగానే కారు ఆగటం. నిజంగానే. మా మైనరు (అదే శ్రీవారు) ఈల వేసుకుంటూ ఇంట్లోకి రావటం గమనించకపోలేదు.

అయితే అందువల్ల, పాట మాత్రం ఆప దల్చుకోలేదు. ఎందుకంటే. పాటతో ఆయన్ని అలా పొంగబెటటంవల్ల, కొన్ని క్లిష్టమైన పన్లు చాలా ఈజీగా జరిగిపోతాయ్. (పాపం ! ఆ సంగతి. మా మైనరుకి తెలియదులెండి).

"హల్లో డార్లింగ్....ఏం సంగతి? మరీ అంత ఖుషీగా వున్నావ్!"

"నా సంగతి కేంగానీ? ముందు మీ సంగతి చెప్పండి. ఏం? కొత్త టైపిస్ట్ ఎవరైనా వచ్చిందా? లేక. మొత్తం బ్రాంచి నిండా లేడీస్ నే వేసుకున్నారా?

"అవునుస్మీ, నీ బుద్ధి వుంది చూసావ్! చాలా సునిశితం. నువ్వన్నట్లు, కొత్త టైపిస్టే వచ్చింది. ఎంత చక్కగా వుందనుకున్నావ్! షార్ట్ హాండ్ రాస్తుంటే. ఆమె "లాంగ్ ఫింగర్స్" ఎంత అందంగా కదుల్తాయనుకున్నావ్. పైగా, బి.ఎ. అసలు నా బ్రాంచిలో వున్న ఆడాళ్ళంతా బి. ఎ. లు. ఎమ్. ఎ. లును. ఈ మేనేజరుగారు పని చెప్పాలేకానీ .... ఎంత భక్తి, ఎంత వినయం....ఎంత ప్రేమ...."

"అవునవును. భక్తి, వినయంకంటే, ప్రేమే ఎక్కువ. ఇకనేం? ఇక్కడ మైనరు అక్కడ మేనేజరు భలేగా వుంది మీ పని".

"మరి....మనమంటే ఏమనుకున్నావ్...."

అంటూ ఇంకా ఇంకా చెప్పకుపోతున్నారు .... వాళ్ళ గురించీ. వాళ్ళ డిగ్రీల గురించీను.

"హూ....అది బి. ఎ. ఇది బి. ఎ. వాడి పెళ్లాం ఎమ్. ఎ. వాడి పెళ్ళాం పి. హెచ్. డి. ఒకటే గోల ఈ బి. ఎ. అంటే, అంత మోజన్నమాట." అనుకొని ఒక నిర్ణయానికి వచ్చాను.

"ఏమండీ. నేను కూడా బి. ఎ. చదువు తాను" అన్నాను చేతిలోని చీపురుతో....గట్టిగా నేలగుద్ది.

"నాన్ సెన్స్....నీకిప్పుడు బి. ఎ. ఎందుకు? ఉద్యోగం చెయ్యాలా? ఊళ్లేలాలా?"

"చేస్తాను .... ఎందుకు చెయ్యకూడదు? ఉద్యోగమూ చెయ్యొచ్చు. ఊళ్ళూ ఏలచ్చు"

"అవును.... ఎందుకు చెయ్యవూ? వాళ్ళనీ వీళ్ళనీ ప్రేమించటానికి!"

"ఏం తప్పా? ఇప్పుడు మీరు చేస్తున్నదీ అంతేగా! ఒకవేళ ప్రేమించినా. మీలాంటి మేనేజర్ని మాత్రం చస్తే ప్రేమించను.

"అంటె?"

"మరోలాంటి క్లర్కుని. ఇంకోలాంటి ఆఫీసర్ని ప్రేమిస్తాను. ఎవడూ దొరక్కపోతే... అందంగా వున్న ప్యూన్ని .... ప్రేమిస్తానూ."

"అప్పు .... ఇహ వినలేను .... ఎవర్నీ ప్రేమించనంటే.... బి. ఎ చదివిస్తాను...."

"ఎంత స్వార్థం?... సరే.... ముందు. బి.ఎ. తర్వాత సంగతి.... అప్పుడాలోచిద్దాం"

"తప్పదంటావా డియర్ ....!" ప్రింకిన ముఖం పెటారు.

"అవును తప్పదు. ఈ ప్రింకు ముఖం రోజూ అలవాటేగానీ ఇంకా ఇంకా మీ నోటంట ఈ మాటలు వినలేను" మరోసారి చీపురు ఝాడిం చాను.

"సరే డియర్ .... అల్లాగే చదువుగానీ .... ముందు ఆ చీపురు...."

"దానికేం. గట్టిగా వుంది. కొత్తది. ఇవ్వాళే కొన్నాను"

'తీరా చదివాక ఉద్యోగం అంటే?'

"అప్పటి సంగతి చూద్దాం. ముందు బి.ఎ"

**ఏడుపువచ్చినా దిగమింగక, చేసేదేముందీ? గట్టిగా ఏడిస్తే ఇదీ వుండదు. ఇదివరకెన్నో సార్లు చదువుతానని వాదించుకోవటమేగానీ ఇంతవరకు రాలేదు. అసలిప్పుడు మాత్రం..**



"చూడ్డం కాదు. ఒప్పుకుంటేనే".

"లేకపోతే?"

"మనిద్దరికీ డైవోర్స్!"

"మరి పిల్లలు?"

"ఒకటిన్నర నీకు, ఒకటిన్నర నాకు!"

"అదేలా?"....

"అబ్బబ్బా! అదంతా తర్వాత. ముందు బి. ఎ."

"నాతో ఇవ్వాళ సినిమాకొస్తే?"

"సరే మళ్ళీ పరీక్షలయ్యేంత వరకు అడగద్దు".

"ఓ. కే.... రేపట్నుంచే సన్నాహాలు మొదలు పెట్టు".

"మీరెంత మంచి వారండీ...." చీపురుతో సహా మెడచుట్టూ చేతులు వేసాను.

* * *

ఓ వారం రోజుల తర్వాత ఎగ్జామ్షన్ ఫారం తెచ్చారు. "ఏ మీడియం?" సందేహం వచ్చింది. తెలుగంటే నామర్దా. ఒకసారి అమాంతంగా ఇంగ్లీషంటే గుండె ఝల్లుమంది. ఎందుకంటే. "హజబెండ్ కి హార్స్ .... వైఫ్ కి ఉల్ఫ్...." అని చదవటం మాట అటుంచి. "విన్ డో రాయటానికీ, విడో రాసొచ్చే అలవాటుంది. అందుకని .... ఎలా? .... అయినా బింకంగా ఇంగ్లీషే రాసెయ్యమన్నాను ...." శ్రీవారు అంతా ఫిలప్ చేసి. (తన రైటింగ్ బాగుంటుందన్న గర్వంతో) సంతకం పెట్టమన్నారు.

సరే దానిదేముందీ? గరిట్లకీ. అట్లకాడలకీ అలవాటు పడిన చెయ్యి పెన్ను పట్టుకొనేసరికి కాస్త వణికినా. మొత్తానికి సంతకం పెటాను

కాసేపు తర్వాత చూసిన శ్రీవారు విరగబడి నవ్వారు.

అర్థం కాక, "అదేమిటండీ....ఎంతో జాగ్రతగా సైను చేసానుగా" అన్నాను.

"అయ్యో. కిలో పప్పు దుబ్బినట్లను కున్నావా?" "సిగ్నేచర్" అన్న దానికి పైన సంతకం చెయ్యాలి. తమరు కింద చేసారు.

"ఎక్కడైతే ఏమండీ?" ఉక్రోషంగా అన్నాను.

"అంతేలే. ఇది చూడగానే అనుకుంటాడు. బి. ఎ. రాసే మొహం కాదని.

"పోనీలెండి. మనకి తెలీదుగా వాడెవడో. అయినా. నేనేమైనా ఉద్యోగం చేస్తున్నానా? ఏ సంతకం ఎక్కడ చెయ్యాలో. తెలియటానికి?"

"సర్లే ....నాలుగు ఫోటోలు కావాలి తమరివి"

"నాలుగు నాలుగు రకాలవి వున్నాయ్. సరిపోవూ? ఒకేలాంటివికాక పోతేనేం? ఆ మాత్రం గురు పట్టకపోతాడా?"

"అవునవును. వాడికిదేపని, మరింతకీ తమరి "గ్రూప్" ఏమిటి?"

"నాకసలు సైన్స్ అంటే ఇష్టం. పైగా కెమిస్ట్రీ"....

"ఇకనేం? ప్రాక్టికల్స్ మొదలు పెట్టు.... వంటింట్లో....అదర్ వైజ్... బెడ్ రూమ్".

"వెక్కిరించక్కర్లేదులెండి. ఊరికే చెప్పా

నంతే. ఈ మొహానికి ప్రాకికల్సెవడిస్తాడు ? హిస్టరీనో, జాగ్రఫీనో తగలేస్తే సరి.

"ఏం ? వాటికేమైంది ? ఇంచక్కా అన్నం తింటూ కూడా చదువుకోవచ్చు.

"అవును .... బాత్రూమ్‌లోనూ చదువుకోవచ్చు. బుర్ర పగిలి చావనూ వచ్చు. ఒకడు పుట్టిం తేదీని, మరోడు చచ్చిన తేదీకి .... ఇంకోడు చచ్చిండేట్ పట్టుకెళ్ళి మరోడు పుట్టిం రోజు .... రాయచ్చు. రాజధానికి, విమానాశ్రయం. పెట్రోలియం ప్రైమ్‌మినిస్టరూ, మాటటుంచి అశోకుడికి అక్బరు, శివాజీకి కెనడీ రాసి రావచ్చు. ఛీ—ఛీ....నాకసలా సబ్జెట్ అంటేనే వళ్ళుమంట"

"అరెరె ....నీవళ్ళు మండితే, నావళ్ళుమండినట్లు కాదూ! ఫిఫ్‌లోంచి, నాలుగైసుముక్కలు తెస్తానుండు. అవేతింటూ చదువుకో .... అమగారికి ఆర్ట్సుగ్రూప్ తప్ప గతిలేదుమరి రాస్తున్నాను." అంటూ ఫారమ్ ఫిలప్ చేసేసారు

ఏడుపువచ్చినా దిగమింగక చేసేదేముందీ గట్టిగా ఏడిస్తే ఇదీ వుండదు ఇదివరకెన్నో సార్లు చదువుతానని వాదించుకోవటమేగానీ.... ఇంతవరకు రాలేదు. అసలిప్పుడు మాత్రం.... ఈ మనిషితో నమ్మకం తక్కువ. ఫీజు కటక పోవచ్చు. కట్టినా, రాయనివ్వకపోవచ్చు. రాసినా పాస్ అవకపోవచ్చు. ఈ మైనరుకి, మంచితనంతోపాటు కాస్త మనోచాంచల్యం కూడా వుంది. (చెప్పకండేం ? ఇప్పుడు పుస్తకాలు కొనరు).

* *

ఓ మంచిరోజు చూసి, చదువు మొదలు పెట్టాను. రాత్రి పన్నెండువరకు చదివి మళ్ళీ అలారం పెట్టుకొని నాలుగ్గంటలకే లేవటం. మార్చికి కాకుండా, సెప్టెంబరుకే కట్టేసాను. వీలయినంత తొందరలో చదివెయ్యాలని. పైగా మార్చికంటే ఏ అత్తగారైనా హనీమూన్‌కి రావచ్చు.

మర్నాడుకూడా ఏడింటికల్లా పిల్లలకి అన్నాలు పెట్టేసి, భద్రపొమ్మని, సీరియస్‌గా చదవటం మొదలుపెట్టాను. హూ.... ఇంకేముంది ? అరగంట చదివేసరికి డ్రైవరుసిద్ధం (సారీ.... డ్రైవరూ, క్లీనరు, ఓనరు మైనరు, మేనేజరు అన్నీ.... ఆయనేలెండి.)

"మేడమ్ ....క్విక్ .... ఈ రోజు సాటర్‌డే కదా ? వాటెబౌట్ మై పిక్చర్ ?"....క్వొశ్చన్ మార్కు మొహం పెట్టారు

"అదేమిటండీ ! ఇవ్వాళ చదువుకోకపోతే ద్వితీయ విఘ్నం అయిపోదూ ?"


"నాన్ సెన్స్.... పెళ్ళప్పుడందుకే, తృతీయ విఘ్నంకాకూడదని. మూడు సిద్ధరుంటాయ్ అంచేత, ఇంకో రెండు రోజులు నాతో మూడు సిద్ధర్లు చేసేస్తే.... ఆ తర్వాత నిర్విఘ్నంగా చదువుకోవచ్చు. అందుకే అన్నారు.... వివాహం విద్యనాశనం, శోభనం సర్వనాశనం అని.... నడు.... నడు...." తొందర పెట్టారు.

తప్పేముంది. ఏమైనా అంటే మొదటికే మోసం రావచ్చు. పుస్తకాల్ని కసిగా అలమారోకి విసిరాను.

మొత్తానికి పట్టువదలని విక్రమార్కుడిలా, చదవటం మానలేదు ఎక్కువ కొముకుడాలేదు. నా తొందరకి తగినట్లుగానే, సెప్టెంబరులో అనుకున్న పరీక్షలు డిశంబరు నెలాఖరువరకు పోస్ట్‌పోన్ అయ్యాయి. వాటికి నాలాంటి మైనరో మేనేజరో వుండచ్చు.

ఇడీలు వెయ్యటంలాంటి పన్లు బొత్తిగా

ఈజీ ? —మోనీ






## శ్రీ శ్రీ శ్రీ

శ్రీశ్రీశ్రీ శర్మగారూ పొగడ్డం అంటే ఏమిటండీ ?" అని అడిగాడు సందేహారావు శర్మ గారిని

"నాకు అటువంటి వంటే అసలు గిట్టవు కాని, మీరు నా పేరుకు ముందు పెట్టిన ఆ శ్రీలు లేకపోతే ఇక మాట్లాడక పోదును అంటూ వెళ్ళిపోయాడు

—జి. వరప్రసాద్ (కాకినాడ)

మానేసాను. పప్పు రుబ్బుతూ కూర్చుంటే ఎంత వేస్ట్ ? గ్రైండరంటే దానికెప్పుడూ రిపేరే. అందుకని, పుస్తకాలని మాత్రం అంతకంటే మెతగానే రుబ్బుతున్నాను. పాపం ! ఏమనుకున్నారోగానీ, మా మైనరుబాబు నెలకు రెండు సినిమాలు తగ్గించుకుని, క్లబ్బులకీ, షికారుకీ, అడగటంమానేసి కాస్త ఆలస్యంగా కూడా రావటం అలవాటుచేసుకున్నారు (కేవలం నేను చదువుకుంటాననె కాదనుకోండి. అక్కడ రేఖో, శశిరేఖో, బైపిట్లా.... స్టెనో.... సెక్రటరీయో తగిలివుంటారు.) కానీ ఏం ప్రయోజనం.

వున్నటుండి, ఓరోజు "డార్లింగ్ .... ఇవ్వాళ డిశంబరు ట్వంటీఫిఫ్త్ కదా, పెర్నీస్‌లో పెద్ద పార్టీ వుంది. ఎప్పుడు వచ్చేదానివి ఇప్పుడు రాకపోతే నన్నంతా అడుగుతారు. పైగా పార్ట్‌నర్ ఉండదు... నువ్వు రాక తప్పదు, అంటూ, డ్రింక్ ముఖం .... మళ్ళీ....

ఏంచెయ్యను. నాలుగేరోజులున్నాయ్ పరీక్షలు. తీరా వెడితే ఇంటికొచ్చేసరికే, తెలవారు ఝాము నాలుగయిపోతుంది. పగలు సరే అసలే కుదరదు. అంటే ఒకరోజంతా వేస్టు పైగా అక్కడ పార్టీ సరదా తల్చుకుంటే చదువుతో బోరుకొట్టినందువల్ల వెళ్ళాలనేవుంది.... మనసు దిట్టంచేసుకుని బయల్దేరాను. కాదనకుండా వెంటనే వచ్చినందుకు.... మా మైనరు సంతోషానికి అవధిలేదు.

*

సరే.... అనుకున్నరోజు రానే వచ్చింది. తెల్లవారితే పరీక్ష. ఖంగారులో ఖాళీ పెన్ను పట్టుకెడతానేమో ! హాల్ టికట్టు మర్చిపోతానేమో ఒకదానికొకటిరాస్తానేమో .... అన్నీ సందేహాలే



## బ్రతికే మార్గం

"మరీ అంత పెద్ద పెట్టెలనిండా పుస్తకాలు మోసుకొస్తున్నారేమిటండి" అన్నాడు వెంకటేశ్వర్రావ్ హెడ్మాష్టారుతో.

"పిల్లలకి ఇప్పటి నుండీ బ్రతికే మార్గం నేర్పుతున్నానండీ భవిష్యత్తులో ఉద్యోగాలు రాకపోయినా బస్టాండుల్లోనో, రైల్వేస్టాండుల్లోనో కిలిగ్గా బతికేస్తారు" అన్నారు హెడ్మాష్టారు.

-జి పరబ్రసాద్ కాకినాడ)

నిదపటక రెండు గంటలకే లేచి చదవటం మొదలు పెట్టాను.

అసలే డిశంబరు. ఎముకలు కొరికే చలి. చెప్పద్దూ.... మా మైనరుకి చాలా కోపంవచ్చింది "నీ బి.ఎ. కాదుగానీ నా ప్రాణం తీస్తున్నావ్. అర్ధరాత్రి రెండింటకే పోయి (పక్కలోంచి) ఏం చదువుతావ్? పరీక్షహాల్లో నిద్రవస్తే రోగం కుదిరిపోతుంది." ఒంటరిగా రగ్గు కప్పుకుంటూ. కసిగా తిట్టుకున్నారు. అంతటితో వదల్లేను నిద్రలేస్తూనే సుప్రభాతం మొదలు పెట్టారు.

"చూడు .... ఇంటినిండా ఎన్ని బూజు లున్నాయో. ఈమధ్య అసలు బూజులు దులిపి ఎన్నాళ్ళయిందీ? ఇడ్లన్, మినపరొట్లు కాల్చి ఎన్నినెలలైందీ? కందిపచ్చడీ, కొబ్బరిపచ్చడీ, ఏజన్మానైనా చేసావా? ఆవకూర్లు, పులుసు కూరు, అసలు మర్చేపోయావ్. ఛీ... ఛీ.... వెధవచదువు. ఈచదువు కాదుగానీ మాట్లాడితే షేమ్ వేస్ట్....అంటూ, ఆపుస్తకాలు ముందేసుకుని కూర్చోవటం బాగా అలవాటయింది. ఏం? ఇప్పుడా చదువు రాకపోతే, నీ ఇంక్రిమెంట్లేమైనా ఆగిపోతాయా? పిల్లలకిసలు నలుగు పెట్టి తలకిపోసి, ఎన్నాళ్ళైంది? వాళ్ళకి శ్రద్ధగా ఇస్త్రీ మడతలు వేసిన పాపాన పోయావా? వీల్లేదు. నువ్వసలు, పరీక్ష రాయటానికే వీల్లేదు. ఓ అరడజను పట్టుచీరలు కావాలను కొంటాను. ఓ బండెడు నగలు చేయించమంటే.... ఏ బిందెలో చెడగొడ్తాను. అంతేగానీ. చదువు మాకెందుకు." అంటూ విసవిసా వెళ్ళిపోయారు.

ఏడుపొచ్చింది. అంతవరకు చదివిందంతా దండగేనా? ఈ బూజులవీ దులపకే తప్పదా? పెద్ద.... ఈకాస్తకేఇంత రాద్ధాంతం చెయ్యాలా? రోషం....ముంచుకొచ్చింది. ఉక్రోషంతో వళ్ళు మండిపోయింది. పోనీ ...ఈకాస్తసేపు చదవకపోతేనేం....ఇంతవరకు చదివింది చాలు.... అనుకుంటూ .... గబగబా పప్పు నానబోసి, బూజులన్నీ దులిపి పిల్లలకి స్నానాలు చేయించి, ఇడ్లీలు గాబుంచి వేసేసాను....ఏడుస్తూనే.... కళ్ళల్లో నీళ్ళన్నీ. ఇడ్లీలో పడకుండా జాగ్రత్త పడుతూ. ఆశ చావక మధ్యాహ్నం రెండింటికి కదా....ఎన్నైనా చెయ్యవచ్చు....అనుకుంటూ.

వున్నట్టుండీ అసలుసంగతి అప్పుడు గుర్తొచ్చింది. పరీక్ష సెంటర్ ఎక్కడో తనకి తెలీదే, ఆ చోటు వెతుక్కోవాలి. తర్వాత రూమ్ నెంబరు వెతుక్కోవాలి. ఇవన్నీ అసలు టైమ్ కంటే కొంచెం ముందుగా వెళ్ళాలిగానీ లేకపోతే కష్టం. తన ఒక్కదానివల్ల అయ్యేదేనా? అసలు ఏ బస్సు ఎటువెడుతుందో తెలియదాయె. డబ్బులసలే అడిగి తీసుకోలేదు. ఎలా? ఇంత చదివిందీ వృధాయేనా? ఎంత మొగుడైతే మాత్రం? తీరా ఇంతదాకా వచ్చాక, ఇవ్వాళే రభస చెయ్యాలా?.... దుఃఖం .... ఏకధారగా స్రవిస్తూనేవుంది. కోపం, కసి, ద్వేషం, అన్నీ చుట్టుముట్టి బుర్రంతా పాడయింది....ఏం చెయ్యాలా అని దిగులుగా కూర్చున్నాను.... పన్నెండు దాటింది. ఒక్కగంటలో వెడితే తప్ప....టైమ్‌కి అందలేను. ఆశ. నిరాశా నిస్పృహలమధ్య కొట్టు మిట్టాడుతున్నాను.

ఇంతలో బయట హారన్ వినిపించింది. ప్రాణం లేచివచ్చింది.

"ఏం? పరీక్ష రాయదల్చుకున్నావా లేదా?" అంటూ అడుగుపెట్టిన మైనరు....అటు తిరిగి నవ్వుకుంటూ డ్రాయింగ్ రూమ్‌లో కూర్చున్నారు.

"అంతకంటే ఏంకావాలి?" అనుకుంటూ.... అలాగే అమాంతంగా వెళ్ళి కార్లో కూర్చున్నాను.

"మైడియర్ ....కాస్త బట్టలయినామార్చుకో. మరీ వంటమనిషిలా వున్నావ్."

అన్నదేచాలని....గబగబా ముఖం కడుక్కుని. చీర మార్చుకుని. వీలయినంత తొందరగా కార్లో వద్దాను ఎక్కైనాపోతారన్న భయంతో.

'ఇదేమిటండీ? హోటల్‌కి తీసుకువచ్చారు. అవతల పరీక్షటైమ్ అయిపోతుంటేనూ," అన్నాను హోటల్ ముందు కారాగటం చూసి భయంతో.


"తమరు ఏమీ తిన్నట్టులేదు. నీరసంతో నిద్రవస్తుంది. ముందు టిఫిన్ ....

అప్పుడు గుర్తొచ్చింది హాల్‌టికెట్, పెన్నూ. వాటీ ఏమీతేలేదని....పుట్టెడు దిగులు.. ఛీ వెధవ పరీక్ష....దుఃఖం ముంచుకొచ్చిందిమళ్ళీ.

నాకు తెల్సుగా.... నీ మతిమరుపు. ఇంత ఇదిగా రాసినా....పాస్‌కావు....హామ్లెట్‌కి.... ఒథెల్లో, సీజర్‌కి.... మేక్‌బెత్ .... రాసివస్తావు గానీ....మ్యాట్నీకిపోదాం పద...." అన్నారు విలాసంగా....ఎంత ఒత్తినా నీళ్ళు ఇంకని నైలెక్స్ చీర ఒంట చూస్తూ....రుమాలు ఇచ్చి-

"డోంట్ వర్రీ డార్లింగ్....అన్నీతెచ్చాను. ఇవిగో....ఫ్రెష్‌గా వుండు. వెరీసారీ .... నీ మనస్సంతా పాడుచేసాను. పద....త్వరగా పోవాలి....అంటూ లోపలికి దారితీసారు....

ఏమనుకోకండి —చో



# భావచిత్రాలు

## భయం

రంగు రంగుల
ట్యూబ్ లైట్లలో
మరిదేవివి
విసిపించవివ్వని
డబడబ పిండిమిల్లులో
బోల్టులావడి ఉండలేను
క్షణక్షణానికి
అరిగి అరిగి తరగలేను
బాగా అరిగిపోయిన
గ్రామఫోను రికార్డులా
గీపెట్టలేను గోలచేయలేను
అదిమ
చీకటిదుప్పటి
కప్పుకొని
మాంత్రికుపిలా
తీయని ఊహల
తేలిపోతూ
తారలకౌగిలిలో
కరిగి పోదామనుకున్నా
కాని
భయం
వీడంటేనే భయమే
ఆ చీకటిలో
ఒంటరిగా....

-సి. ఎం. మోహనరావు

★

## కవి-కవిత

కవీ ;
నీ కవిత తమస్సును ఛేదించే
తరుణార్కరోచిస్సు
మమతను పంచమంటూ జనత
కందిస్తున్న ఉషస్సు
సమతను వెలయించమంటూ
యువతను వెల్గిస్తున్న ఓజస్సు.
కవీ :
నీ కవిత నవజీవనయాత్ర
నీ కవిత జన హృదయ పాత్ర
నీ కవిత రస హృదయనేత్ర
విజము నీకవిత సవిత్ర.
కవి ;
నీదు హృదయము గన్న
గండుశిలలే కరుగునన్న
నీదు కవితను విన్న
గండు కోయిలలే గళమెత్తునన్న
నీదు కవితను వినుచు
మదమరాళములు కులకునన్న.
కవీ ;
నీకు నీ కవితకు గలదు
అజన్మబంధము
నీవు నీకవిత పూవు తావుల
మేల్మిగంధము
కవిత నీకు అందడం
పూర్వ జన్మాను బంధము

-రంగినేని సుబ్రహ్మణ్యం


డా. పి.వి.కె. రావ్, B.A.

సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్యాక- వైద్యాచార్య)
వివాహము వాయిదా వేయ
నవసరము లేదు. దురభ్యాస
ములవలన కలిగిన నరముల
బలహీనత, సుఖవ్యాధులకు
ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా కూడ
చికిత్స కలదు. ...
SUVARNA
రావూస్ క్లినిక్,
టి.బి.రోడ్, తెనాలి. ఫోన్: 700.



మన్నికకు ప్రసిద్ధిచెందినవి.
అశోకా పెన్స్
& బాల్ పెన్నులు
REGD. No. 143646
అశోకా పాళీలు
లాంగ్ లైఫ్ పాయింట్లతో
తయారుచేయబడు చున్నవి.
అశోకా పెన్ వర్క్స్, తెనాలి. (ఆంధ్ర)


గ్లోస్ బాక్స్‌లోంచి.... పెన్నూ మొదలయిన సరంజామా తీసి నా బేగ్‌లో సర్దుతూ-

మొదటి రోజు ఏడిపించినా, మిగతావాటికి సతాయించకుండా పేపర్లన్నీ రాయనిచ్చారు. రిజల్ట్ కోసం ఎదురుచూస్తున్నాం. నాకయితే ధైర్యం లేదు. ఆయనన్నట్టు, హామ్లెట్‌కి మాక్‌బెత్....సిజర్‌కి, ఒథెల్లోనే రాసానేమో.... అనే భయం....రిజల్ట్స్ వస్తాయనుకొన్నరోజు అసలు పేపరువాడు మా యింట్లో యివ్వకుండా పోయాడు. సాయంత్రం శ్రీవారు ఇంట్లో కొస్తూనే అన్నాను. "ఏమండీ ఈరోజు రిజల్ట్స్ రావాలికదా. పేపరే ఇవ్వలేదు !"

"పాపం ! పిచ్చితల్లీ. పేపరు నేను దార్లోనే తీసుకొని వెళ్ళిపోయాను.

"మరి....రిజల్ట్స్....?
"వచ్చాయ్ !
"నా పరీక్ష ?"
"పోయిందీ"

"ఏదీ ? నిజంగా !" చేతిలోంచి పేపరు గుంజుకొని ఆత్రంగా థర్డ్ కోసంతా వెతికాను. నిజంగానా నా నెంబరు లేదు. 'పోయిందండీ" బేలగా అన్నాను....

'వెర్రిమొహమా .... ఇదిగో నెంబరు...."

ఫస్ట్ డివిజన్‌లో నా నెంబరు....ఆశ్చర్యం.... నా కాను వచ్చిందా? అమితానందం కలిగింది. వెంటనే ఉక్రోషం వచ్చింది. ఛీ....మీరింత కిరికిరి పెట్టకపోతే మెరిట్ వచ్చేది.

'అందుకే .... అప్పుడప్పుడు .... అణచి పెట్టాను .. ఇంతటితో ఈ చదివింది చాలు.

"అదేమిటండీ : ఒక్క సంవత్సరమేగా.... మిగతా రెండేళ్ళు ?

"తర్వాత చూద్దాంగానీ ముందిప్పుడు సినిమా.... ఊ....క్విక్....

పాసయ్యానన్న సంతోషంలో....ఇంకొస్త పౌడరు స్నో ఎక్కువ రాసుకుని. ఒకటికి రెండు జడలు వేసుకొని. మరికాస్త కాటుక ఎక్కువ పెట్టుకుని....ఎక్కువ తిలకం దిద్దుకుని. వున్నంతలో ఖరీదైన చీర కట్టుకొని.... దొరకని చెప్పుల్ని తొందరగా వెతుక్కొని.... కారో పెళ్ళిచతికిలపడాను.... మహంకాళమ్మలా వున్నానేమో మరీ మరీ చూసారు....మందంగా కదిలింది మా "ప్రౌఢ"....(అదే ఎంబాసిడర్‌ని "ప్రౌఢ" అనీ. ఫియెట్‌ని "కన్య" అనీ.... ఓ ఆంగ్లకవి ఎక్కడో వర్ణించిన గుర్తు") వస్తామరి....వీలయితే నెక్స్ట్ ఇయర్ కలుద్దాం. ఇప్పటికి....విష్ యు....బెస్ట్ ఆఫ్ లక్....

"వాట్ .... ఫర్ ?"....